


శ్రీ వినాయక విజయము
దర్శకత్వం
కమలాకర కామేశ్వరరావు
నిర్మాత
జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి
ఎస్.ఎస్.స్వామి
పి రాంబాబు
SREE PUBS

— నటవర్గం —

కృష్ణంరాజు, సత్యనారాయణ, రామకృష్ణ, పద్మనాభం, నాగరాజు, ధూళిపాళ, గోపీకృష్ణ
రాధాకృష్ణమూర్తి, మదన్‌గోపాల్, సత్యనరసింహం, బి. హెచ్. విజయరావు
నర్రా వెంకటేశ్వరరావు, అజాద్ పహిల్మాన్, గంధం ఆదినారాయణమూర్తి

వాణిశ్రీ, ప్రభ, జయమాలిని, దీప, జయకుమారి, జూ॥ కాంచన, మమత, సుధామాల
కుమారి వైజయంతి మరియు పుష్పలత, బేబి లక్ష్మిసుధ, బేబీ రోహిణి, బేబీ బబిత

— నేపథ్య గాయకులు —

ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ, మాధవపెద్ది సత్యం, జయదేవ్, రమేష్
పి. సుశీల, జానకి, వాణీ జయరాం, శైలజ, వసంత, రమోల, విజయలక్ష్మి శర్మ

పంపిణీదారులు – ఆంధ్ర : లక్ష్మి చిత్ర
నైజాం : శ్రీ లక్ష్మి చిత్ర
సీడెడ్ : ద్వారకా ఫిలింస్

.... పాటలు ....

శ్లోకం 1 రచన : జి.వి. రంగాచార్యులు

పాడినవారు : శైలజ

-: జగన్మాత శ్లోకం :-

వందేలోక హితం కరీమ్ । శుభకరీమ్ ।
ఐశ్వర్య సంపత్కరీమ్ ।
వందే శ్రీ భువనైక పాలన ప్రభామ్ ।
వందే జగన్మాతరమ్ ।

శ్లోకం 2 రచన : జి. వి. రంగాచార్యులు

పాడినవారు : ఎస్. రాజేశ్వరరావు

-: విఘ్నేశ్వర స్తుతి :-

సర్వ విఘ్న హరమ్ । దేవమ్ ।
పార్వతీ ప్రియనందనమ్ । సర్వసిద్ధి ప్రదాతారమ్ ।
వందేశ్రీ గణనాయకమ్ । వందే శ్రీ గణనాయకమ్ ।

శ్లోకం 3 రచన : పీటూరి

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రమణ్యం - కోరస్

"శివలీలలు-నారద దేవతల బృందనృత్యగానం"

ఓంకారనాద ప్రణవాంకిత జీవనాయ ।
సాకారరూప నిఖిలాంతర చిన్మయాయ ।
కామేశ్వరీ ప్రణయ రంజిత మానసాయ ।
హరాయ । శుభకరాయ । నమశ్శివాయ ।
నమో । నమో । తాండవకేళీలోలా
నమో । నమో । ఆశ్రితజనపాలా
దయాకిరణముల ప్రసరించే - మీ
చూపుల సుమధుర భావనలు
ఈ జగతికి చల్లని దీవెనలు ॥నమో॥
అలనాడు - అమృతమును ఆశించి
పాలకడలి మదియించగా ।
హాలాహలమే ప్రభవించీ - విష జ్వాలలే వెదజల్లగా
అభయమొసంగి - గరళము మింగి
జగములగాచిన జగదీశా - పరమేశా ॥నమో॥
పృధివి రధముగా - రవి చంద్రులే చక్రాలుగా
నాల్గు వేదములె హయములుగా
బ్రహ్మ దేవుడే సారధిగా - మేరు పర్వతమే విల్లుగా
శ్రీహరి అస్త్రముకాగా ।
ప్రళయకాల పర్జన్య గర్జనగ - భీషణ శంఖము పూరించి
పాశుపతమ్మును సంధించి - త్రిపురాసురులను వధియించి ।

లోకాలను గాచిన దేవా - మా
శోకము మాపిన - మహానుభావా ! ॥నమో॥

పద్యం 4 రచన ; వీటూరి
నేపథ్యం : జానకి

— ప్రియం వద పూజ పాట :—

అన్నిలోకాల నేలెడు కన్నతల్లి
కామితము లెల్ల దీర్చెడు - కల్పవల్లి
పూజలను గొని - దయగని ! భువన జనని
కావరావె - కల్యాణి - శంకరుని రాణి

శ్లోకం :
ఓం... ఐం.... హ్రీం.... శ్రీం.... శ్రీ మాతాయైనమః
చిదగ్నికుండ సంభూతాయైనమః
హర విలాసి న్యైనమః
మనోరూపేక్ష కోదండాయైనమః
శ్రీ చక్రనగర సామ్రాజ్యేశ్వర్యైనమః
శ్రీ రాజ రాజేశ్వర్యైనమః

—:పాట:—

విలాసాల వేళ - లాలించనీ
సరాగాలతో - మనోహర లీల ॥విలాసాల॥
హృదయ వీణనే - ఇలా మేళవించనీ - సదా
వలపు గుండెలో - మోహాలా పాన్పు వేయనీ
ఆరని - కోరికా - హారతీ ఇవ్వనీ
పొందులోన విందు సేయనీ
ఆడనీ - పాడనీ - రాజా ! ॥విలాసాల॥
నీ బిగి కౌగిట - పులకించనీ నీలోనన్నే - లీనముకానీ
రాగలహరిలో - రాసకేళిలో
సరసాలలో - అంచులే - చూడనీ
ఆడనీ - పాడనీ - రాజా ! ॥విలాసాల॥

పాట 5 రచన : దేవులపల్లి కృష్ణశాస్త్రి
పాడినవారు : పి. సుశీల

వినాయకుని జన్మము — పార్వతి పాట

ఎవరవయా ! ఎవరవయా ! - ఏ దివ్య భువినుండి దిగి
ఈ అమ్మ ఒడిలోన ఒదిగి - ఎవరవయా ! ఎవరవయా !
ఆ కనుల వెలిగేవి ఏ జ్యోతులోగాని
ఆ నవ్వులు పలికేవి ఏ వేద మంత్రాలో
వేల్పులందరిలోనా తొలివేల్పువోయేమో
పూజలలో మొదటి పూజ నీదేనేమో ! ॥ఎవరవయా॥
చిట్టిపొట్టి నడకలు - జిలిబిలి పలుకులు

ఇంతలో బారౌర - ఎన్నెన్ని విద్యలో-ఎన్నెన్ని వింతలో
ఎన్నెన్ని కోరికలు నిండి - నే కన్న
ఎన్నెన్నో స్వప్నాలు పండి-చిన్నారి ఈమూర్తివైనావో
ఈరేడు లోకాలు ఏలేవో ॥ఎవరవయా॥

పాట 6 రచన : "కొసరాజు"

పాడినవారు : రామకృష్ణ, రమోల, కోరస్

-గంగిరెద్దు వాళ్ళ నృత్యగానం-

వచనం : -: శివస్తోత్రం :-

శుభోజ్ఞయం - శుభోజ్ఞయం
మహాప్రభూ - గంగిరెద్దుల వాళ్ళం
భూలోక, భువర్లోక, స్వర్గలోక, మహాలోక
జనలోక, తపోలోక, సత్యలోకాలను
అతల, వితల, సుతల, తలాతల, రసాతల, మహాతల
పాతాళలోకాలు తిరిగి మా విద్యను ప్రదర్శించి
బహుమానాలు పొందాం - మీ ఖ్యాతి విని,
మీ దర్శనానికి వచ్చాం। మా విద్యను తిలకించాలి ప్రభూలు!

-: పాట :-

డూ - డూ - డూ - బసవన్నా భళిరా అందెల బసవన్నా
ఏడేడూపదునాల్గు లోకముల మెప్పించావు గదరన్నా ॥డూ॥
ప్రభువుగారికి దణ్ణం పెట్టు - ప్రతాపమంతా చూపెట్టు
గజ్జెలు ఘల్లనగంతులు వెయ్ - వినోదాలతో వింతలు చెయ్
రత్న కంబళం కప్పిస్తారూ-బంగారపు తోడు వేయిస్తారూ
॥డూ డూ॥

విష్ణువు మోహిని రూపుతో చేసిన నృత్యవిలాసం చూడండి
నటరాజుగ శివమూర్తి చేసినా నాట్య కౌశలం తిలకించండి
గంధర్వులె మా ఆట పాటలకు -సిగ్గుతో తల వంచాలండీ
కర్మవశమున మేము వేషాలు వేశాము
దేశ దిమ్మరులమై యాచింప వచ్చాము ॥డూ॥డూ॥
ధాటి గల్గినా ధర్మప్రభువులు - ఓహో - ఓహో
మాట తప్పనీ మహారాజులూ - ఓహో - ఓహో
అడిగిందానికి కాదనబోరు - ప్రాణమైనా ఇచ్చేస్తారూ।
పరమశివుని నిజగర్భంలో దాచుకున్న శివభక్తులు మీరూ!
-: శివ స్తోత్రం :- ॥డూ డూ॥

సాంబ సదా శివ - శంభో శంకర
పరమ దయాకర - భక్తవశంకర
నంది వాహనా - నాగభూషణా
ఫాలలోచనా - భయ విమోచనా
కాలకూట - విషకంఠాభరణా
చంద్ర చూడహే - గిరిజా రమణా

శ్రీకర శుభకర - త్రిపురాసురహర
సురగణ వందిత - మునిజన సన్నుత
ఓం నమశ్శివాయ । ఓం నమశ్శివాయ
శివ శివ శివ శివ - శత్రుభయంకర
హర హర హర హర - వ్యాఘ్రాంబరధర
జయ జయ జయ జయ - జగదోద్ధారా
ఓం నమశ్శివాయ । ఓం నమశ్శివాయ
అండపిండ బ్రహ్మాండమునంతా
నిండియున్న అఖిలాండేశ్వరా
దీనులగాచే దీన శరణ్యా
భక్తులబ్రోచే పరమపావనా
మా మొర వినవా - రావా - రావా
శంభోశంకర సాంబసదా శివ
శంభోశంకర సాంబసదా శివ
హర హర హర హర శంభోశంకర
శంభోశంకర సాంబసదా శివ

పాట 7 రచన : ఆరుద్ర

పాడినవారు పి. సుశీల

"లాలస నృత్యగానం"

బాలను లాలించరా - గజననా - మేలిమి నెరజాణరా
కళలను తెలిసిన రసికందవనుకొని ఏరికోరి చేరినాను
కదరా - కనరా - కానరా ॥బాలను॥
కన్నె లేడిరా - ఇది వన్నెలాడిరా
కనులు విప్పరా - మనసు చెప్పరా
లేత వయసులో - తపము లేలరా
నీ మీద మరులాయె నన్నేలుకోరా - ఈ లాలసను మన్నించి
అంతులేని వింతహాయి నిడరా
లేరా - రారా - ఔరా ॥బాలను॥
పంతమాడితే - కేరింత లాడనా
నువు బిగువు చూపితే - నే తెగువ చేయనా
కౌగిలించకా - కదలి పోనురా
నీ బెట్టు సడలింతు - పట్టి వలపింతు
కాంత కోరితే - కరిగి పోవనీ
హొంతకారి - యింతదాక - భువిలో
దివిలో - కలడా - చెలుడా ॥బాలను॥

సాకీ 8 రచన : దేవులపల్లి కృష్ణశాస్త్రి

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం, సుశీల, శైలజ,
విజయలక్ష్మీశర్మ

-: శివపార్వతుల ప్రణయ నృత్యగానం :-

మ్రోగిమ్రోగి మూగవైనవేళా ! ఆ గంధర్వ వీణతీగెలు

ఆగనేలా పరుగు సందడుల గలగలలు
ఆ మంచు మలలందు వాగులు
అపైపు ఆకాశ సౌధాని కెందుకో అడ్డుగా మేఘాల తెరలు
ఆ వెనుసాగునేమో – ఆది దంపతుల
పార్వతీ పరమేశ్వరుల ప్రణయ లీలలు

–: పాట :–

పార్వతి ఏది చల్లనా ।
శివుడు ; ఏది తియ్యనా ।
పార్వతి : శిరసున ఆ జాబిల్లి మల్లిపువ్వా
శివుడు ; అరవిరిసిన ఆ పెదవుల లేతనవ్వా ॥ఏది॥
శివుడు : ఇటు చూడు గిరిరాజ నందినీ
ఈ పూలు పరచిన వేదినీ
పార్వతి : ఎవ్వారు పరచారో గాని ఎవరి పవ్వళింపులకో
శివుడు : ఏ సురవల్లీ సుమములో
ఏరి ఏరి ఈ మేను నొచ్చునని
పార్వతి : ఏ ప్రేయసీ ప్రియుల కోసమో ।
శివుడు : చేరి చేరి – ఇలా, ఇలా ఒరగవచ్చునని ।

పద్యం 9 రచన : వీటూరి

పాడినవారు : రమేష్

–: వినాయకుని పద్యం :–

కోటి నదులందు మునిగిన మేటి ఫలము
భూమి ముమ్మారు చుట్టిన పుణ్య ఫలము
కన్న తలి దండ్రులకు ప్రదక్షణము చేయ
కలుగుననుచు – వేదాలు తెలుపలేదే ।

దండకం 10 రచన : వీటూరి

పాడినవారు : శైలజ – రమేష్

–: అర్ధనారీశ్వర స్తుతి :–

ఒక వంక వరనీల కబరీ భరమ్ము
ఒక వంక ఘనజటా జూట భరితమ్ము
ఒక వంక మణిమయోజ్వల కుండలాలు
ఒక వంక భయద పన్నగ భూషణాలు
ఒక వంక కారుణ్య అవలోకనాలు
ఒక కంట విస్ఫులింగ గచ్ఛటాలు
ఒక వంక రమణీయ కాంచనాంబరము
ఒక వంక నిర్వికారము దిగంబరము

ఒక పదమ్మున ప్రణయ నాట్య విన్యాసమ్ము
ఒక పదమ్మున ప్రళయ తాండవ విజృంభణము
విశ్వశ్రేయార్థకము సృష్టి పరమార్థమ్ము
శక్తి శివ శక్తుల సంగమ స్వరూపమ్ము
సర్వ రక్షాకరము దుష్ట పీడా హరము – అనశ్వరము
శుభకరము – అర్ధనారీశ్వరము –।

స్తోత్రం 11 రచన : వేటూరి

పాడినవారు : రమేష్ – శైలజ

–: విశ్వరూప సందర్శనం –

శ్రీమన్మహా దేవదేవా । అమేయ ప్రభావా । భవా ।
భవ్య కారుణ్య భావా । శివా ।
భవానీ ప్రియా । చిన్మయానంద హృదయా అద్వయా
దివ్య పంచాక్షరీ వేద మంత్రాలయా । అవ్యయా
ప్రకృతీ పురుషులై శక్తియున్ నీవు ఆధార చక్రాన
విహరించి – సంరక్తితో సృష్టి గావించి పాలించవే
సూర్య చంద్రాగ్నులే – నీదు నేత్రాలుగా ।
నాల్గు వేదాలు నీ శంఖు నాదాలుగా ।
భూమి నీ పాదపీఠమ్ముగా గంగయే నీ శిరో రత్నమ్ముగా
…శమే నీకు నీరాజనమ్ముగా
వాయువే వింజామరమ్ముగా – నభము ఛత్రమ్ముగా
పంచ భూతాలు సతతమ్ము సేవించగా
స ప్తపాదోనిధుల్ – సు ప్త శైలేంద్రముల్
సర్వలోకాలు – తీర్థాలు నీ కుక్షిలో సదా
ప్రక్షిప్తమై యుండవే ।
విశ్వరూపా । నమో వేద భువన ప్రదీపా ।
సంతతానంద కేళీకలాపా ।
జగద్గీత కీర్తీ । అసత్ భూతవర్తీ ।
సదానందమూర్తీ । నమో దేవతా చక్రవర్తీ
నమస్తే.... । నమస్తే.... ।। నమః ... ।।।

పాట 12 రచన : ఆరుద్ర

పాడినవారు : వాణీ జయరాం

వైశాలీ గంధర్వ కన్యల జలక్రీడలు

కిల కిల నగవుల జలకము లాడగ
జలి బిలి పలుకుల సరసము లాడగ
మేను పొంగాలి – నెమ్మేను పొంగాలి ।।కిలకిల।।
తేలి తేలి తూలిపోయి ఆటలాడాలి సయ్యాట లాడాలి
ప్రేమలోనా – తొలి ప్రేమలోనా
దోరవయసు వాడే – నను కోరి చేరుతాడే
దొంగాటలూ – దోబూచులూ ఆడించునే

అందానికి ఋతురాజు - చందానికి నెలరాజు
విందుల తన పొందుల నన్నేలే ।
చెలికాడు నా మదిలో నెలకొన్న రతిరాజు ॥కిలకిల॥
నిన్న రేయి కలలో - ఆ వన్నెకాడు పొదలో
నన్నెంతగా - గిలిగింతల అలరించెనే
నా సొగసును మెచ్చాడే - బిగి కౌగిలి యిచ్చాడే
నే సిగ్గుతో వారించినా విడలేదే
ఆ స్వప్నమె పండాలి - సౌభాగ్యం నిండాలి । ॥కిలకిల॥

పద్యం 13 రచన : వీటూరి

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

—: యుద్ధభూమి వినాయకుని పద్యం :—

కండకావరమున కాంతల చెరబట్టి
ఏడ్పించి నందులకిది ఫలమ్ము ।
తాపసులను బట్టి తాళ్ళ తోడను గట్టి
ఈడ్పించి నందుల కిది ఫలమ్ము ।
సురయక్ష కిన్నర గరుడోరగాదుల
హింసించి నందుల కిది ఫలమ్ము ।
మాన నీయుల డాసి మతిభ్రష్టులను చేసి
ఇకిలించి నందుల కిది ఫలమ్ము ।
ధరణి నీ వంటి విశ్వ విధ్వంసకులను
సర్వమును ఖర్వమును చేసి శాస్తి చేతు
తులువ ఇకనైన మా శక్తి తెలుసు కొమ్ము
పొమ్ము ।దిక్కున్నచోటుకి పొమ్ము । పొమ్ము ।

పద్యం 14 రచన : వీటూరి

పాడినవారు : మాధవపెద్ది సత్యం

యుద్ధ భూమి మూషికుని పద్యం

ద్వేషము మీర కేశవుడు దివ్య సుదర్శనమెత్తి వచ్చినన్
రోషకషాయ నేత్రుడయి రుద్రుడు పాశుపతాగ్ని చిమ్మినన్
భీషణ సంగరాంగణ విభీషణుడాహవదుర్నిరీక్ష్యుడు
ఈ మూషిక చక్రవర్తి నిలమోహర ముందున
గెల్వ శక్యమే ।

స్తోత్రం 15 రచన : వీటూరి

పాడినవారు : జానకి

ప్రియంవద స్తోత్రం

పాహిమాం - పాహిమాం - హే జగన్మాతా ।
సౌభాగ్య నిర్ణేత - శ్రిత పారిజాతా
హ్రీంకార సుప్రీత - సురలోక వినుతా
శ్రీచక్ర పురనేత - శ్రీ మహాలలితా

పసుపుకుంకుమలేని - పడతి బ్రతుకేలా
చరణంటి నీ దివ్య చరణాల మ్రోలా
దయతోడ పతిభిక్ష దయసేయవమ్మా
కాంతునీ ప్రాణాలు కాపాడవమ్మా
నిరతమ్ము నీపూజ నే చేసితేనీ
సతతమ్ము నీ పేరే స్మరియించితేనీ
భక్త జన వరదవను బిరుదు నిజమేనే
జగములను శాసించు శక్తి నీవేనే
మాంగళ్యమును నిలుపు సర్వ మంగళవేనే
కాపాడరాదా । కరుణ రాలేదా ।
పతిలేని సతిబ్రతుకు వ్యర్థమే కాదా
ప్రాణాల నర్పింతు చేకొనవె తల్లీ
నీలోన చేర్చుకో.... । ఓ కల్పవల్లీ .... । ఓ కల్పవల్లీ ॥

స్తోత్రం 16 రచన : వీటూరి

పాడినవారు : జయదేవ్, వసంత, కోరస్

—: జగన్మాతస్తుతి :—

హే పరమేశ్వరి - భక్త వశంకరి
చంద్రకళాధరి లోకనుతే - వేద వినోదిని నాదస్వరూపిణి
త్రిపుర విహారిణి - కల్పలతే శ్రీ జగదంబ కళా నికురంబ
మనోజ్ఞనితంబ దయా కరితే
జృంభిత శుంభ నిశుంభ విలాసిని
వింధ్య నివాసిని శ్రీ లలితే
పాహిమాం - పాహిమాం - త్రైలోక్యమాతా
రక్షమాం - రక్షమాం - ప్రణవసంజాతా
నమో దేవ దేవీ ప్రసీద ప్రసీద
నమో సర్వ శుభదా ప్రసీద - ప్రసీద

శ్లోకం 17 రచన : జి. వి. రంగాచార్యులు

పాడినవారు : ఎస్. రాజేశ్వరరావు, శైలజ, రేఖ

:— మంగళ శాసనం :—

వేద వేదాంత రూపాయ । బ్రహ్మ విష్ణు శివాత్మకే
పంచ వదనాయ దివ్యాయ - విఘ్న రాజాయ మంగళమ్
పార్వతీ వరపుత్రాయ । దేవా సురసు పూజితే ।
పంచ భూత స్వరూపాయ - విఘ్నరాజాయ మంగళమ్

— సాంకేతిక నిపుణులు —

మాటలు, పద్యాలు, శ్లోకాలు — వేటూరి

పాటలు — దేవులపల్లి కృష్ణశాస్త్రి-ఆరుద్ర, వేటూరి, కొసరాజు

సంగీతం — కళాప్రపూర్ణ ఎస్. రాజేశ్వరరావు

ఛాయాగ్రహణం & స్పెషల్ ఎఫెక్ట్స్ — కె. యస్. ప్రసాద్ W.I.C.A

ఎడిటింగ్ — ఎస్. పి. ఎస్. వీరప్ప

రీరికార్డింగ్ — C. D. విశ్వనాథన్

రికార్డింగ్ — C. D. విశ్వనాథన్, కోటేశ్వరరావు, శివరాం

ప్రాసెసింగ్ — ప్రసాద్ ఫిల్మ్ లేబరేటరీ

మేకప్ — పి. వి. కృష్ణారావు, జయకృష్ణ, సాంబయ్య, రాజేష్, సుబ్బారావు

ఆర్ట్ అండ్ కాస్ట్యూమ్స్ డిజైన్స్ — వాలి

కాస్ట్యూమ్స్ — చక్రం

స్టిల్స్ — రవికుమార్

పబ్లిసిటీ — శ్రీ పబ్లిసిటీస్, విజయవాడ

పబ్లిసిటీ డిజైన్సు — ఈశ్వర్

కో డైరెక్టర్ — బి. హెచ్. విజయరావు

అసోసియేట్ డైరెక్టర్ — ఎస్. వి. కృష్ణారావు S.I F D.A

అసిస్టెంట్ డైరెక్టర్ — టి. వి. నరసింహారావు

ప్రొడక్షన్ కంట్రోలర్ — అశోక్‌కుమార్, B. com,

నృత్యం — హీరాలాల్, పసుమర్తి కృష్ణమూర్తి, డి. వేణుగోపాల్, మాదురి

పోస్టర్సు ప్రింటింగు — విజయదుర్గా ఆఫ్‌సెట్ ప్రింటర్స్, విజయవాడ

స్టంట్స్ — హయాత్

ప్రెస్ రిలేషన్స్ — హరనాథ్

ఎడిటింగ్ సహాయకులు — విజయ్, రవి

—: సహాయకులు :—

కెమెరా — పద్మనాభం, ఆచారి, అయ్యప్ప

సంగీతం — వి. వి. రాజ్, సోమరాజు, దీక్షితులు

ఆర్ట్ — వెంకట్రావ్, ప్రకాశరావు

దుస్తులు — వెంకటేశ్వరరావు, రామకృష్ణ, నూకరాజు

మేకప్ — వి. హరి, మాణిక్యం, మురళి, బాబు, చిట్టి

ప్రొడక్షన్, ట్రాన్స్‌పోర్ట్ — కృష్ణయ్య, జోగారావు, నారాయణ, సాంబశివరావు

స్టూడియోస్ — వాహినీ – సత్య


జగన్నాతా ఆర్ట్స్
శ్రీ వినాయక విజయము
కమలాకర కామేశ్వరరావు
జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి
యస్. రాజేశ్వరరావు
ఎస్. ఎన్. స్వామి, పి. రాంబాబు
బోణం ఆంజనేయులు